
# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం | 26 | అక్టోబర్ | 2023 | పేజీలు: 8

## జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం



**హుజూర్‌నగర్,అక్టోబర్25,మనంన్యూస్:** పట్టణంలోని జేకే ఆసుపత్రిలో పాముకాటుకు గురైన పేషెంట్‌కు బి పాజిటీవ్ రక్తం అత్యవసరం కాగా బుధవారం జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు వంశీ, పారా సాయి, శివశంకర్‌లకు తెలుపగా తక్షణమే స్పందిచి బ్లడ్‌డోనర్ ఆర్ఎంపీ సిద్దు తో మాట్లాడి హస్పిటల్ వద్దకు పంపి బి- పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. జనచైతన్య ట్రస్ట్ తరుపున రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు ఆర్ఎంపీ సిద్దును అభినందించారు. ఈ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు పినపారాళ్ళ వంశీ, సాయి, శివశంకర్‌లు వ మాట్లాడుతూ... రక్తదానం ప్రాణదానంతో సమానామని, ప్రతివ్యక్తి సంవత్సరానికి 3సార్లు రక్తదానం చేయవచ్చు అన్నారు. రక్తం అవసరం ఉన్న వారికి జనచైతన్య బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తందానం చేయాలని కోరారు.

## ఎన్నికల నియమావళిని అతిక్రమించిన పోస్టులపై చర్యలు:కలెక్టర్




ఎంసిఎంసిని పరిశీలిస్తున్న కలెక్టర్

**సూర్యాపేట అక్టోబర్ 25 మనం ప్రతినిధి:** ఎన్నికల నియమావళిని అతిక్రమించిన పోస్టులపై చర్యలు తప్పవని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. బుధవారం శాసన సభ ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మిడీయా సెంటర్, సర్టిఫికెషన్ అండ్ మానిటరింగ్ సెల్‌లను ఎస్పీ రాహుల్ హెగ్డే తో కలిసి పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో ఎంసిఎంసి సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలకు సంబంధించి ఎప్పటికప్పుడు మిడీయాకు సమాచారాన్ని అందించడం జరుగుతుందని, చెల్లింపు వార్తలు, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలు ప్రసారం చేయడం, అభ్యర్థి ప్రచార వ్యయాన్ని లెక్కించడం, సోషల్ మిడియాలో పార్టీల నాయకులకు సంబంధించి ప్రకటనలపై తక్షణమే స్పందించడం, షాటిలైట్ చానెల్స్‌లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు **మిగతా 2లో...**

## రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్

- కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరిపించాలి...
- మరో రెండు రోజుల్లో రెండవ జాబితా విడుదల...
- ఎవరికి టికెట్ ఇచ్చినా అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలి...
- మాజీమంత్రి కుందూరు జానారెడ్డి



**వలిగొండ, అక్టోబర్ 25 (మనం న్యూస్):** రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మాజీమంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. బుధవారం వలిగొండ మండల కేంద్రంలోని కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంపై ప్రజలు విసిగి వేసారి పోయారని ఇక ఈ ప్రభుత్వాన్ని భరించలేని స్థితిలో ప్రజలు ఉన్నారని, రాష్ట్రంలో త్వరలో జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా గత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో 9 గంటల ఉచిత విద్యుత్తు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని ఆయన తెలిపారు. ఇప్పుడు బిఆర్ఎస్ 24 గంటల కరెంటును ఇస్తున్నామని చెబుతున్నారు. ఇప్పుడు కరెంటు కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉందని కానీ గతంలో కొనుగోలు చేయాలన్న సౌకర్యం లేక 24 గంటలు **మిగతా 2లో...**

## నామినేషన్ల ప్రక్రియపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలి

- జిల్లా కలెక్టర్ జండగే హనుమంతు కొండిబా



**భువనగిరి, అక్టోబర్ 25 (మనం న్యూస్):** నామినేషన్ల ప్రక్రియపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కె.జెండగే రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. బుధవారం నాడు ఆయన కలెక్టరేటు సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు నామినేషన్లు, **మిగతా 2లో...**

## స్వార్థ ప్రయోజనాల కోసం కన్నతల్లి వంటి పార్టీకి ద్రోహం చేశారు

- బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం ,శశిధర్ రెడ్డి
- పేకాట క్లబ్బులు, మూడుముక్కలాటలు,మద్యం సిండికేట్,అక్రమ చేపల చెరువులు,కల్తీ సార, లాడ్జి వ్యాపారాలు పెట్టింది ఉత్తమ్, చందర్రావులు

4లో

## ఎక్కడికెళ్ళిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు

- ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్

5లో

## తెలంగాణపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

- టీపీసీసీ స్టార్ క్యాంపెయినర్, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి

8లో

## ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలి: ఎస్పీ



ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహిస్తున్న పోలీసులు

**సూర్యాపేట అక్టోబర్ 25 మనం ప్రతినిధి:** రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలు జరిగే నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రశాంత వాతవరణంలో ఎన్నికలను నిర్వహించుకోవాలని, పోలీసుల సూచనలు, నియమావళిని తప్పకుండా పౌరులు పాటించాలని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. బుధవార ం ఎన్నికల సందర్భంగా జిల్లా కేంద్రంలో పోలీసు బల గాలతో ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఓటర్లు ప్రలోభాలకు లోను కాకుడదని, బాధ్యతగా, స్వేచ్ఛగా తన ఓటు హక్కును వినియోగించు కోవాలని, ఎవరైన ప్రలోభాలకు గురిచేస్తే దగ్గర లోని పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీంతోపా టు ఎన్నికల సందర్భంగా అల్లర్లు సృష్టించిన, ఇతరులకు ఇబ్బంది కలిగించిన చర్యలు తప్పవన్నారు. పోలీసు ఫ్లాగ్ మార్చ్‌ను **మిగతా 2లో...**

## దేశంలోనే అన్ని రంగాలలో తెలంగాణ రాష్ట్రం ముందంజ: మంత్రి



బిఆర్ఎస్ పార్టీ కండువ కప్పుతున్న మంత్రి

**సూర్యాపేట అక్టోబర్ 25 మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో ప్రతి వ్యక్తికి సంక్షేమ పథకలు, అభివృద్ధి ఫలాలు అందించడంతో పాటు అన్ని రంగాలలో రాష్ట్రం ముందంజలో ఉండేలా ముఖ్యమంత్రి కేసిఆర్ ముందు చూపుతో వ్యవహరించా రని రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ ంలోని 6వ వార్డుకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు పలువురు ఆయన సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులని, ఇతర పార్టీల నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలకు ఏనాడు మోసపోరని, ఎక్కడకు వెళ్లిన బ్రహ్మరథం పడుతున్నారని, మూడవ సారి హ్యాట్రిక్ విజయాన్ని ఆపడం ఏవరి తరంకాదని, ప్రజల అండదండలు, ఆశీస్సులు తనకు శ్రీరామ రక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

## మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ విషయంలో రాజకీయాలు చేయడం సరికాదు

- సీఎం కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలి
- కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ నెంబర్ వన్‌గా ఉంది
- తనకు పార్టీ మారే ఉద్దేశం లేదు, బిఆర్ఎస్‌లోనే కొనసాగుతాం
- మెడిగడ్డ ప్రాజెక్ట్ విషయంలో రాజకీయాలు చేయడం



సరికాదు

- విలేకరుల సమావేశంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

c m y k

## ఎన్నికల నియమావళిని అతిక్రమించిన పోస్టులపై చర్యలుఃకలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని, వార్తా పత్రికలు, ఈ పేపర్‌లు, టెలివిజన్ చానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్ వర్క్స్ వచ్చే సందేశాలను, ఇతర ఆడియో, విడియోలను ఎంసి ఎంసి నుండి అనుమతిని ముందస్తుగా తీసుకున్న తర్వాతే విడుదల చేయాలన్నారు. బ్యాంక్ లావాదేవిల మానిటరింగ్ సెల్ నందు బ్యాంక్ సిబ్బంది డిజిటల్ లావాదేవిలపై రోజువారి ఖాతాల వివరాలను, ఎక్కువ మొత్తంలో డబ్బును జమాచేయడం, వేరోకరికి పంపించడం, డ్రా చేయడం వంటి చర్యలను ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటుందని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ నాగేశ్వర్రావు, ఎల్‌డిఎం బాపూజీ, డిపిఆర్‌ఓ రమేష్‌కూమార్, ఈఐఈ మల్లేశం, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

**విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తే చర్యలు**

ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని చెక్ పోస్టుల వద్ద 24/7 నిరంతరం తనిఖీలు చేపట్టాలని విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎన్నికల నియమావళి మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో నోడల్ అధికారులు, సిబ్బందితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఎమ్‌సిసి, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, విఎస్‌టి టీమ్‌లను ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఏర్పాటు చేశామని, ప్రతి ఒక్కరు ఒక్కరు ఎన్నికల నియమాళి ఉల్లంఘనలు పాల్పడకుండా ఉండాలని, ఈవిఎమ్‌ల మొదటి ర్యాండమైజేషన్ పూర్తి అయిందని, రెండవ, మూడవ ర్యాండమైజేషన్‌ను త్వరలో పూర్తి చేస్తామని పేర్కోన్నారు. నాలుగు నియోజకవర్గాలలో పిడబ్ల్యూడి ఓటర్స్, వయో వృద్ధులకు బిఎల్‌ఓలు 12డి దరఖాస్తులను అందించాలని, నవంబర్ 8వ తేదిలోపు ఈ దరఖాస్తులను పంపిణి చేయాలని ఆదేశించారు. రిటర్నింగ్ అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద విద్యుత్, వెబ్ కాస్టింగ్, ఎఎంఎఫ్, బిఎంఎఫ్‌లను పోలింగ్‌కు ఏడు రోజుల ముందుగానే సరి చూసుకోవాలని సూచించారు. ఎన్నికల విధులలో ఉన్న అధికారులు కార్యస్థానాన్ని వదిలి వెళ్లకూడదని అందుబాటులో నిరంతరం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ జి వెంకటేశ్వర్లు, జిల్లా నోడల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

అందించలేక పోయామని అయినప్పటికీ అప్పుడు ఈ సౌకర్యాలు లేకున్నా కూడా తమ ప్రభుత్వ హయాంలో 9 గంటల నిరంతర ఉచిత విద్యుత్ను అందించడం జరిగిందని జానారెడ్డి వివరించారు. రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని ఇక ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు ఇచ్చారని దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని జానారెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మొదటి జాబితా 55 మందిని ప్రకటించడం జరిగిందని, మరో 60 మందిని కూడా రెండు రోజుల్లో జాబితాను అధిష్టానం ప్రకటిస్తుందని ఆయన తెలిపారు అలాగే భువనగిరి నియోజకవర్గం టికెట్టు ఎవరికి వచ్చిన కలిసికట్టుగా పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టిలకు, గిరిజనులకు రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన పేర్కొన్నారు. 65 70 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో 75 కోట్లు మాత్రమే అప్పులు చేసిందని కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాలలోనే ఐదు లక్షల 50వేల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని, బిఆర్ఎస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. అదేవిధంగా రాజగోపాల్ రెడ్డి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు కదా అని జానారెడ్డిని అడిగిన ప్రశ్నకు తనకు ఏమీ తెలియదని అధిష్టానానికి సంబంధించిన విషయమని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, ఎంపీపీ రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, నాయకులు బద్దం సంజీవరెడ్డి, పల్సం సతీష్, గరిసె రవి, బోల్ల శ్రీనివాస్, కంకల కిష్టయ్య, బత్తిని లింగయ్య, కాసుల వెంకన్న కొండూరు సాయి, శనిగారపు పాండు, బత్తిని నగేష్ సయ్యద్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ విషయంలో రాజకీయాలు చేయడం సరికాదు

**నల్గొండ అక్టోబర్ 25 (మనం ప్రతినిధి)** మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ విషయంలో ప్రతిపక్షాలు రాజకీయాలు చేయడం సరి కాదని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయంలొ నిర్వహించిన విలేకరుల సమావేశంలొ ఆయన మాట్లాడారు.కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో నంబర్ 1 స్థానంలో నిలిచింది. దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచింది అన్నారు. మళ్ళీకేసీఆర్ రావాలి. మూడో సారి ముఖ్యమంత్రి కావాలి.ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు కేసీఆర్ నే నమ్ముతారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 స్థానాలు గెలిస్తాం అన్నారు.ప్రస్తుత పరిస్థితులల్లో నాపైన కూడా కొన్ని అసత్యాలు ప్రచారం చేస్తున్నారు.అవి ఏవి నమ్మొద్దు.నేను ఏ పార్టీలో వున్నా ఆ ఆపార్టీ విజయం కోసమే పని చేస్తాను.కొన్ని కారణాల వల్ల కొంత మంది ఎమ్మెల్యేలు నాతో విడిపోవచ్చు.అయిన వారి విజయాన్నే నెను కోరుకుంటున్నా అన్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో నాకు అభిమానులు,ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, మిత్రులు వున్నారు.వారందరికీ విజ్ఞప్తి మళ్ళీ బి ఆర్ యస్ పార్టీనే గెలించాలని అన్నారు . ఇప్పుడు నాకు పార్టీలు మారాల్సిన అవసరం లేదు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నేను కానీ, నా కుమారుడు కానీ పోటీ చేస్తాము.అంతే కానీ పార్టీ మారము.కేసీఆర్ గారే తెలంగాణకు శ్రీరామరక్ష అన్నారు. తెలంగాణ బాగుండాలంటే కేసీఆర్ ఘన విజయం సాధించాలి. కాళేశ్వరం మెడిగడ్డ ప్రాజెక్టు ఘటన విషయంలో రాజకీయం చేయడం మంచిది కాదు.సాంకేతిక సమస్యలు అప్పుడప్పుడు వస్తాయి అన్నారు.

## ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలిః ఎస్పీ

(మొదటి పేజీ తరువాయి)

పాత బస్టాండ్ నుండి పిఎస్సార్ సెంటర్, శంకర్‌విలాస్ సెంటర్, ఎంజీ రోడ్డు కొత్త బస్టాండ్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బలగాల అధికారులు ప్రభాకర్ సింగ్, గణేష్, అధనపు ఎస్పీ నాగేశ్వర్రావు, డీఎస్పీ నాగభూషణం, రవి, సిఐ రాజేష్, రాజశేఖర్, మహేష్, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## నామినేషన్ల ప్రక్రియపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలన, ఫారమ్ 7-ఎ. దరఖాస్తు ప్రిపరేషన్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ల స్వీకరణ, వాటి పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణ వంటి అంశాలు చాలా కీలకమైన ప్రక్రియలని, వాటిపై కుణ్ణంగా అవగాహన పెంపొందించుకోవాలని, నామినేషన్ల ప్రక్రియ కోసం చేయవలసిన పనులు, రిటర్నింగ్ అధికారి కార్యాలయం కోసం అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, సిబ్బంది ఎవరెవరు ఏ పనులు నిర్వహించాలనేది ముందే ఏర్పాటు చేసుకొని పూర్తి ప్రణాళికతో పనులు పూర్తి చేయాలని, 2 కంప్యూటర్స్, స్కానర్, ఫాక్స్, 4 సెట్ల ఓటరు జాబితా, సిసి టివి, వీడియోగ్రాఫర్, వాల్ క్లాక్, పబ్లిక్ అడ్రన్ సిస్టమ్ మైక్ తప్పనిసరిగా ఉండాలని, అకౌంట్ రిజిస్టర్స్, ఎంసిసి గైడెన్స్, స్పీడ్ ఎక్కువగా ఉన్న ఇంటర్నెట్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బ్యారికేడింగ్ వ్యవస్థ పక్కాగా ఏర్పాటు చేయాలని సూచించారు. నామినేషన్ వేసే అభ్యర్థి నామినేషన్ల పరిశీలన రోజుకు 25 సంవత్సరములు నిండి ఉండాలని, నామినేషన్ వేశాక అభ్యర్థితో ప్రమాణం చేయించాలని, ప్రమాణం చేసినట్లుగా ధృవీకరణ పత్రం ఇవ్వాలని, ఒక అభ్యర్థి నాలుగు నామినేషన్ సెట్ల వరకు వేయవచ్చునని, ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 3.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణకు సమయమని, నామినేషన్ ఆఖరు రోజున పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా సాయంత్రం 3.00 గంటలు దాటిన తర్వాత నామినేషన్లు స్వీకరించరని తెలియజేయాలని, ఆలోపు వచ్చిన వారికి రిటర్నింగ్ అధికారి సంతకం చేసిన స్లిప్స్ అందించాలని తెలిపారు. నామినేషన్ స్వీకరణ తేది, సమయం తప్పనిసరిగా నమోదు చేయాలని, ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థికి 5 వేల రూపాయలని, మిగతా వారికి పది వేల రూపాయలు ధరవాతు చెల్లించాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ ఆదనపు కలెక్టరు ఎ. భాస్కరరావు నామినేషన్ల ప్రక్రియ చేయవలసిన పనులు, చేయకూడనివి వివరంగా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సంస్థల అదనపు కలెక్టరు జి. వీరారెడ్డి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, తహశీలుదార్లు పాల్గొన్నారు. జిల్లా స్థాయి ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరనాథ్ రెడ్డి నామినేషన్ల ప్రక్రియపై శిక్షణ అందించారు.

# బిఎస్పీలో భారీగా చేరికలు



పార్టీలో చేరుతున్న కార్యకర్తలు

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 25 మనం న్యూస్ః** అభివృద్ధి పేరుతో అరచకాలు చేస్తు, ప్రజలను మభ్యపెడుతున్నారని బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. బుధవారం వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయన సమక్షంలో బిఎస్పీ కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అగ్రకులాల కాలం చెల్లిందని, 80 శాతానికంటే ఎక్కువగాఉన్న బహుజనులలో తమకు రాజ్యాధికారం దక్కాలనే తలంపుతో, బిఎస్పీలో చేరుతున్నారని, ఎంతకాలం అగ్రకులాల ఆధిపత్యంలో మగ్గాలని, ఇకనైన బహుజనులంతా ఏకమై శాసనాలు చేసే దిశగా అడుగులు వె య్యాలన్నారు. కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా తమను భావించి పెత్తనం చేసే రోజులు చెల్లాయని పేర్కోన్నారు. ఈ నేపథ్యంలో సూర్యాపేట మండలం రామచంద్రపురం, కేటి అన్నారం గ్రామాలకు చెందిన కార్యకర్తలు, పట్టణంలోని 8వ వార్డు, పిఎస్సార్ సెంటర్‌కు చెందిన కార్యకర్తలు పలువురు బిఎస్పీ కండువ కప్పుకున్నారు. అనంతరం 48వ వార్డులో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. 23వ వార్డుకు చెందిన అంతటి రాములమ్మ మృతి చెందటంతో, విషయం తెలుసుకుని ఆమె కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు ఆర్పించారు. అనంతరం దురాజ్‌పల్లిలో నూతన బిఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు చాంద్‌పాషా, బుడిగె మల్లేష్‌యాదవ్, వల్లాల సైదులు, జానాకిరాములు, వెంకన్న, మహేష్, సాయి, అబ్దుల్ గఫార్, జబ్బార్ రషీద్, హాఫీజ్, చింతకాయల జానయ్య, తదితరులు పాల్గోన్నారు.

# డీఎస్పీ చెప్పిన కేసు నమోదు చేయ్యలే..!

- ముద్రలోన్ పేరిట రూ.2. లక్షలకు టోకరా చేసిన వైనం..!
- న్యాయం దక్కకపోతే సూసైడే దిక్కు..!

**మిర్యాలగూడ అక్టోబర్ 25 (మనం న్యూస్) :** తనకు ముద్రలోన్ ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరుతూ ఇటీవల డీఎస్పీనీ ఆశ్రయించగా సదరు డీఎస్పీ టూ టౌన్ పోలీసులకు కేసు నమోదు చేయాలని ఆదేశించినప్పటి నేటికీ కేసు నమోదు చేయలేదని బాధిత చిరు బియ్యం వ్యాపారి ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడారు. పట్టణంలోని ఎన్ ఎస్పీ క్యాంప్ లో ఉండే తాను గణేష్ మార్కెట్ లో చిన్న డబ్బా అద్దెకు తీసుకొని బియ్యం వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో బంగారుగడ్డకు చెందిన ఓ యువకుడు తన షాప్ వద్దకు వచ్చి బియ్యం కొనుగోలు చేసిన క్రమంలో పరిచయం అయ్యాడని చెప్పారు. నాకు బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ తెలుసని నీకు రూ.10 లక్షల ముద్ర లోన్ ఇప్పిస్తానని చెప్పి తన ఫోన్ పే నెంబర్ నుంచి అతని ఫోన్ పే ఖాతాకు రూ.2 లక్షలు ట్రాన్స్ ఫర్ చేయించుకున్నాడని చెప్పారు. అనంతరం లోన్ పై క్లారిటీ ఇవ్వకుండా తప్పించుకు తిరగడంతో మోసం చేసినట్లు గుర్తించి షాప్ వద్దనే లోన్ ప్రక్రియకు మనీ వేసిన నేపథ్యంలో మొదలు వన్ టౌన్ పోలీస్ లకు ఫిర్యాదు చేసి సుమారు నాలుగు నెలలు తిరిగినట్లు చెప్పారు. దుకాణం కాదు నువు ఉండే నివాసం ఏరియా ను బట్టి కేసు నమోదు చేస్తారని వన్ టౌన్ పోలీస్ లు చెప్పడంతో డీఎస్పీని సంప్రదించగా టూ టౌన్ పోలీసులకు కలవాలని చెప్పగా అక్కడికి వెళ్లి అన్ని ఎవిడెన్స్ తో రాత పూర్వక ఫిర్యాదు ఇచ్చినట్లు బాధితుడు తెలిపాడు. ముద్ర లోన్ ఇప్పిస్తాన్న వ్యక్తి మాటలు నమ్మి ఇంట్లో గోల్డ్ తాకట్టు పెట్టి రూ. 2 లక్షలను ఇస్తే, లోన్ రాక పోగా నన్ను మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదుకు మొరపెట్టుకుంటే ఏమాత్రం పట్టించుకోవడం లేదని బాధితుడు వాపోతున్నాడు. వన్ టౌన్ పోలీసుల చుట్టూ నాలుగు నెలల పాటు తిరిగి చివరకు టూటౌన్ పోలీస్ స్టేషన్ న్ను కొన్ని రోజుల క్రితం ఆశ్రయిస్తే నేను పిలిపించి మాట్లాడతాను నువు వెళ్లు అని చెప్పిన సీఐ నేటికీ కేసు ను పెండింగ్ పెట్టారని ఆరోపించారు. ముద్ర లోన్ పేరిట 2 లక్షలు తీసుకున్న ఆధారాలు ఉన్న కేసు చేయడం లేదని ఇందుకు సదరు నన్ను మోసం చేసిన వ్యక్తికి అధికార పార్టీ కి మద్దతు ఉండటమే నాకు శాపమైందని న్యాయం దక్కకపోతే సూసైడే దిక్కని ఇప్పటికైనా పోలీసులు తమ బాధను అర్థం చేసుకొని కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పోలీసులు నిస్పక్షపాతంగా విచారణ జరిపి తనకు మేలు చేయాలని విజ్ఞప్తి.

# ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం:ఎమ్మెల్యే

**నాగారం, అక్టోబర్25(మనం న్యూస్):** ప్రజాసంక్షేమమే బీఆర్ఎస్ ప్రధాన లక్ష్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని పేరబోయినగూడెం, నర్సింహులగూడెం గ్రామంలో బుధవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కి దక్కుతుందని అన్నారు.



**ఎమ్మెల్యేకు నిరసన సెగ......**

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ మండల పరిధిలోని పేరబోయిన గూడెం, నర్సింహులగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న క్రమంలో గ్రామస్తులు కొంత మంది ఎమ్మెల్యేతో వాగ్వాదానికి దిగారు. మా గ్రామానికి వచ్చే రహదారి మొత్తం గుంతల మాయమైందని రవాణా వ్యవస్థ దెబ్బతిని రాకపోకలకు ఇబ్బంది జరుగుతుందని తమకు రోడ్డు బాగు చేయించాలని ఎమ్మెల్యేతో వాగ్వాదం చేయడం జరిగింది. దీంతో ఎమ్మెల్యే కిశోర్ కలుగజేసుకొని పూర్తిస్థాయిలో రోడ్డును బాగు చేయిస్తానని కొత్త రోడ్డు శాంక్షన్ అయిందని అన్నారు. స్వయంగా ఎమ్మెల్యే చెప్పడంతో గ్రామస్తులు శాంతించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ కూరం మణివెంకన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, ఎంపీటీసీ వడ్డె పరుశరాములు, మండల ఉపాధ్యక్షులు దోమల బాలమల్లు, తరాల అంజి, సర్పంచ్‌లు తీగుళ్ల ప్రశాంత్, దరావత్ గణేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కోనుగొలు కేంద్ర ప్రారంభం



**సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్ 25, మనం న్యూస్ :** మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా సహకార శాఖాధికారి శ్రీ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ వరి పండించిన వరిధాన్యాన్ని మధ్య దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. మార్కెట్ యార్డులో వరి ధాన్యం విక్రహించే వరికి ఏ గ్రేడ్ రకం రూ.2203, సాధారణ రకం రూ.2183గా ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నాగరాజు, వ్యవసాయ విస్తరణ అధికారి శశి బిందు, మానిటరింగ్ ఆఫీసర్ జమిల్ ఆహ్మద్, సెక్రటరీ శేఖర్, సిబ్బంది యాదయ్య, రవి, తేజ, తదితరులు పాల్గోన్నారు.

## పుస్తకావిష్కరణను జయప్రదం చేయండి: పెద్దిరెడ్డి గణేష్



**సూర్యాపేట అక్టోబర్ 25 మనం ప్రతినిధి:** ఈ నెల 27వ తేదిన జిల్లా కేంద్రంలోని బాలాజీ బంకెట్ హాలులో సాయంత్రం 5 గం. మనం వికాస వేదిక ఆధ్వర్యంలో తాను స్వయంగా రచించిన ఆసృస్వరం కావ్యం ఆవిష్కరణ జరుగనుందని, బుధవారం పబ్లిక్ క్లబ్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి ముఖ్య అథితిగా రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా పుస్తకావిష్కరణ జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ రచయిత, నటుడు తనికెళ్ల భరణికి ఆతీథ్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా సుధాబ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సోమనర్సయ, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ, ప్రముఖ కవి బండారు ప్రసాదు మూర్తితో పాటు పలువురు పుర ప్రముఖులు, కవులు, కళాకారులు పాల్గోనటం జరుగుతుందని తెలిపారు.

## జిల్లా అభివృద్ధి చెందాలంటే బిజెపి గెలిపించాలి: సంకినేని



బిజెపి కండువ కప్పుతున్న సంకినేని

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 25 మనం న్యూస్:** సూర్యాపేట జిల్లా అభివృద్ధి చెందాలంటే బిజెపిని గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పట్టణంలోని 05, 29, 43వ వార్డులకు చెందిన పలువురు వివిధ పార్టీల కార్యకర్తలు బిజెపి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... పేట ప్రజల చిరకాల కోరికైన రైల్వేలైన్‌ను ఆమోదించేందుకు సిద్ధంగా ఉందని, నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉందని, యువతకు లక్ష ఉద్యోగాలను కల్పించడం కొరకు ఐటి హబ్, పరిశ్రమలను తీసుకుని వస్తామని, హైదారాబాద్ నుండి విజయవాడ జాతీయ రహదారిని నాలుగు లైన్లుగా మారుస్తామని, ఇంకా మరిన్ని అభివృద్ధి పనులు జరగాలంటే బిజెపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## దుర్గాదేవికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**తిరుమలగిరి అక్టోబర్ 25 మనం నూస్:** మండల కేంద్రంలోని పాత గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద స్థానిక ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాదరి కిషోర్‌కూమార్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంత రం నవరాత్రుల పూజలు ముగించుకుని డ ప్పుదరువులు, కోలాట నృత్యాలతో ఊరేగింపుగా అమ్మవారిని తీసుకుని నిమజ్జనం చేశారు. ఈ వేడుకల్లో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, నాయకులు కొమ్మినేని సతీష్‌కూమార్, భాస్కర్, నాని, బాబు, తదితరులు పాల్గోన్నారు.

## హుజూర్‌నగర్‌లో అత్యధిక మెజార్టీతో గెలుస్తాం



- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

**హుజూర్‌నగర్,అక్టోబర్25,మనంన్యూస్:** మున్సిపల్ పరిధిలోని 27వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన పూసల కుటుంబా లు బుధవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పూసల కులానికి చెందిన తెప్పని రాములు, మట్టపల్లి, గురుమూర్తి, నాయిని శ్రీనివాస్‌రావు, తోట చిన్నసుబ్బారావులు వారి అనుచరులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని హుజూర్‌నగర్‌లో అత్యధిక మెజార్టీతో గెలుస్తామన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవని సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన ముఖ్యనాయకులు, కార్యకర్తలు బీఆర్ ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి



బెల్లంకొండ అమర్, మహిళ అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మారెడ్డి, కౌన్సిలర్లు యరగాని గుర్వయ్య, కేఎల్ఎన్ం ావు, కొమ్ము శ్రీనివాస్,దొంగరి మంగమ్మ, ఎంపీటీసీ రాజారావు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దాసరి శ్రీనివాస్ బీఆర్ఎస్‌లో చేరిక... బహుజన సమాజ్ పార్టీ తరుపున 2018లో ఎమ్మెల్యేగా పోటీ చేసిన గరిడేపల్లి మండల కీతవారిగూడెం గ్రామానికి చెందిన దాసరి శ్రీనివాస్ యాదవ్ బుధవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## విగ్రహావిష్కరణను అందుకున్న అధికారులు



మూసి వేస్తున్న అధికారులు

**నాగారం, అక్టోబర్25(మనం న్యూస్):** నాగారం మండల కేంద్రంకు చెందిన స్వాతంత్ర సమరయోధులు సీపీఐ పార్టీ నాయకులు గుంటకండ్ల పిచ్చిరెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విషయం తెలుసుకున్న తహసిల్దార్ బ్రహ్మయ్య, ఎంసీసీ టీంతో వచ్చి విగ్రహావిష్కరణ చేయరాదని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ఇలాంటి విగ్రహావిష్కరణలు చేయవద్దని అన్నారు. ఆనంతరం పరదాలతో చుట్టి విగ్రహాన్ని మూసి వేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో జి. శోభారాణి, ఎస్ఐ సైదులు, ఎంపీఓ దారా శ్రీనివాస్, సూపరిటెండెంట్ ముత్తయ్య, పంచాయతీ కార్యదర్శి శోభన్, కానిస్టేబుల్ తదితరులు ఉన్నారు.

## బూతు కమిటీ ఎన్నిక



కమిటీ ఎన్నిక నిర్వహిస్తున్న దృశ్యం

**తిరుమలగిరి అక్టోబర్ 25 మనం న్యూస్:** మండల పరిధిలోని మామిడాల గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం బూతు కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ..... ఎన్నికల సమరానికి ప్రతి కార్యకర్త సిద్ధంకావాలని, పార్టీ టికెట్‌ను ఎవరికి కేటాయించిన సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం హస్తం పార్టీ గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ బిజేపిల నుండి పలువురు కాంగ్రెస్ కండువ కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు అంబేద్కర్, జమ్మిలాల్, భాస్కర్, శ్రీను, లింగన్న, అబ్బాస్, యాకయ్య, మహేష్, శేఖర్‌రెడ్డి, సురేష్, తరుణ్, యశ్వంత్, పార్టీలో చేరిన వారిలో కృష్ణ, పాపయ్య, గంగాధరి హన్మంత్, ఆశోక్, లక్ష్మి నర్సయ్య, సతీష్, ఎర్ర స్వామితో పాటు 20 కుటుంబాలు పార్టీ కండువ కప్పుకున్నాయి.

# గరిడేపల్లి మండలంలో బీఆర్ఎస్‌కు భారీ షాక్

**– ఎంపీపీ పెండెం సుజాత, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ బీఆర్ఎస్‌కు రాజీనామా**



**గరిడేపల్లి, అక్టోబర్25, మనంన్యూస్:** గరిడేపల్లి మండలంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. బుధవారం మండల ఎంపీపీ పెండెం సుజాత తన భర్త మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌లు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. స్థానికంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.... గత కొంతకాలంగా మండలంలో జరుగుతున్న పరిణామాలు మమ్మలను తీవ్ర మనస్థాపానికి గురి చేశాయని పార్టీలో ఇమడలేకనే రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తమ రాజీనామా లేఖను జిల్లా అధ్యక్షులు ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్‌కు పంపిస్తున్నట్లు తెలిపారు. మేము ఏ పార్టీలో చేరేది తమ అనుచరులతో మాట్లాడి ప్రకటిస్తామన్నారు.

# మాదిగల విశ్వరూప మహసభను విజయవంతం చేయాలి

**– ఎంఆర్‌పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి మాదాసు గోపి**



**హుజూర్‌నగర్,అక్టోబర్25,మనంన్యూస్:** మాదిగ రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి అమలు చేయాలని కోరుతూ ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో నవంబర్7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహసభను విజయవంతం చేయాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి పిలుపునిచ్చారు.బుధవారం విశ్వరూప మహసభ కరపత్రాన్ని స్థానికంగా ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ.... ఎన్నికల సమయంలో బీజేపీ మాదిగలకు ఇచ్చిన హామీని నెరవేర్చకుండా మాదిగలను మోసం చేసిందన్నారు. విశ్వరూప మహసభకు అధికసంఖ్యలో హజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు మహేష్, శశి, యాకూబ్, వంశీ, లక్కి, ఎంఆర్‌పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఓపెన్ ఐస్ సోసైటి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



**హుజూర్‌నగర్,అక్టోబర్25,మనంన్యూస్:** ఓపెన్ ఐస్ సోసైటి ఆధ్వర్యంలో నిరుపేద వృద్దులకు, రోడ్డు వెంబడి నివసించే వారికి చలికాలం దృష్ట్యా చలినుండి రక్షణ పొందేందుకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. బొనగిరి జిల్లాకి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి వారి తల్లి జ్ఞాపకార్థం రూ. 10వేలు విలువ చేసే దుప్పట్లను అందజేసినట్లు ఓపెన్ ఐస్ సోసైటి కార్యదర్శి సులువ శ్రీను తెలిపారు. ఓపెన్ ఐస్ సోసైటి ద్వారా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ ఐస్ సోసైటి సభ్యులు మహేష్, సతీష్, చందు, రవీందర్, శివ, శ్రీనివాస్, కృష్ణ, రాంబాబు, రమేష్, నాగయ్యలు పాల్గొన్నారు.

# స్వార్థ ప్రయోజనాల కోసం కన్నతల్లి వంటి పార్టీకి ద్రోహం చేశారు

- బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం ,శశిధర్ రెడ్డి
- పేకాట క్లబ్బులు, మూడుముక్కలాటలు,మద్యం సిండికేట్,అక్రమ చేపల చెరువులు,కల్తీ సార, లాడ్జి వ్యాపారాలు పెట్టింది ఉత్తమ్, చందర్రావులు
- ముచ్చటగా మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి కాబోతున్నారు
- కెసిఆర్ సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరాయి
- సర్వేలన్నీ మల్లయ్య యాదవ్‌కు అనుకూలంగా ఉన్నాయని సీఎం కేసీఆర్ బీసీ నేత కు టికెట్
- పార్టీలో పదవులు పొంది అనుభవించి కొందరు పార్టీని వీడారు
- అధికారానికి దూరమమైన కొన్ని సామాజిక వర్గాలు కుట్రలు పన్నుతున్నాయి



**అనంతగిరి అక్టోబర్ 25 (మనం న్యూస్)** స్వార్థ ప్రయోజనాల కోసం కన్నతల్లి వంటి పార్టీకి ద్రోహం చేశారని కోదాడ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ధ్వజమెత్తారు. బుధవారం అనంతగిరి మండలం శాంతినగర్ లోని శశిధర్ రెడ్డి స్వగృహం నందు ఎన్నికల పరిశీలకులు తక్కెళ్లపల్లి రవీందర్రావు, బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జి శశిధర్ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 29న సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కోదాడ నియోజకవర్గం లో రాజకీయ వర్తమాన పరిస్థితులపై ఆయన ఘాటుగా స్పందించారు నాడు అధికారంలో ఉండి ప్రజాధనాన్ని సూట్ కేసులు నింపుకొని పోయింది ఉత్తమ్ కాదా అని ఉత్తంకుమార్ రెడ్డి అవినీతి ఎవరికి తెలియదని దుయ్యబట్టారు. కోదాడలో పేకాట క్లబ్బులు, మూడుముక్కల ఆట, మద్యం సిండికేట్, చేపల చెరువు, పిచ్చి సారా,లాడ్జి వ్యాపారాలు నడిపింది ఉత్తం కాదా అని మండిపడ్డారు.గత ఐదేళ్లలో కోదాడ నియోజకవర్గంలో ప్రజల మధ్య ఉండి ఎంతో అభివృద్ధి చేశానన్నారు. దేశానికే ఆదర్శంగా ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ పథకాలు గడపగడపకు అందుతున్నాయి అన్నారు. పేదల ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ఆరోగ్య భీమా పథకం పేదలకు ఎంతో భరోసా అన్నారు ప్రజలంతా సీఎం కేసీఆర్ వైపే ఉన్నారని ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ కొట్టి పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఎన్నికల పరిశీలకులు తక్కెళ్ళపల్లి రవీందర్రావు మాట్లాడుతూ.. అధికారనికి దూరమైన కొంత మంది స్థానిక శాసనసభ్యులపై దుష్ప్రచారాలు చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సర్వేలు కోదాడ నియోజకవర్గంలో చేయించి అన్ని సర్వేల్లో ప్రజల వెంట ఉన్న బీసీ నేత మల్లయ్య యాదవ్ కు మంచి పేరు ఉందని గుర్తించి మళ్లీ టికెట్ ఇచ్చి ఆశీర్వదించారన్నారు. పార్టీలో పదవులు పొంది అనుభవించి పార్టీని వీడిన వారిని ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. అసంతృప్తితో ఉన్న నాయకులకు సీఎం కేసీఆర్ తప్పకుండా సముచిత స్థానం కల్పిస్తారని అన్నారు. కోదాడ నియోజకవర్గంలో శశిధర్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో విద్యాసంస్థలను అమ్ముకొని ఉద్యమాన్ని నిలబెట్టారన్నారు. అసంతృప్తిలో ఉన్న శశిధర్ రెడ్డి తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ శిరీష లక్ష్మీనారాయణను మంత్రి కేటీఆర్ కెసిఆర్ లతో మాట్లాడించి పార్టీ మారకుండా వారు మనసు మార్చుకొని బిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు ప్రకటిస్తూ గెలుపు కోసం కృషి చేస్తారని ప్రకటించారన్నారు.శశిధర్ రెడ్డి కి సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ ల వద్ద మంచి పేరు ఉంది అన్నారు. సీఎం సభకు భారీగా తరలిరావాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులు శశిధర్ రెడ్డి మాట్లాడుతూ 2018లో వేనేపల్లి చందర్రావు వాళ్ళనే పార్టీ టికెట్ కోల్పోయాను అని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు నెలల క్రితం కూడా మళ్లీ కోదాడ బిఆర్ఎస్ టికెట్ తనదేనని చందర్రావు ప్రచారం చేసుకున్నారని విమర్శించారు. కెసిఆర్ నాయకత్వంలో అభివృద్ధి ఎంతో జరిగిందని పార్టీ వీడనికి మనసు ఒప్పుకోలేదన్నారు. కేసీఆర్ కేటీఆర్ ల ఆదేశాల మేరకు కోదాడలో బిఆర్ఎస్ అభ్యర్థి మల్లయ్య యాదవ్ గెలుపుకు కృషి చేస్తానన్నారు. పార్టీ వీడిన వారిని తిరిగి రావాలని కోరారు. కోదాడ నియోజకవర్గంలో పార్టీని గెలిపించి తన సత్తా చూపిస్తానన్నారు. ప్యాకేజీలకు ఎవరెవరు అమ్ముడుపోయారో బయటపెట్టాలని విమర్శలు గుప్పించే వారిపై ఘాటుగా స్పందించారు. సీఎం సభకు విజయంతో చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అజయ్ కుమార్, కాసాని వెంకటేశ్వర్లు, ఏలూరి వెంకటేశ్వరరావు, శీలం సైదులు,పాలడుగు ప్రసాద్, సతీష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ ద్వారానే సాధ్యం



**గుండాల, అక్టోబర్, 25(మనం న్యూస్)** గుండాల, తెలంగాణ రాష్ట్రంలోని బడుగు బలహీన పేద ప్రజ లు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు బుధవారం మండల కేంద్రానికి చెందిన సుమారు 150 మంది బిర్లా ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు రెండు పర్యాయాలు బి ఆర్ ఎస్ పార్టీ కి అధికారం ఇస్తే పేద ప్రజలకు ఎలాంటి సహకారం అందించలేకపోయిన ప్రభుత్వం బి ఆర్ ఎస్ పార్టీ అని తెలిపారు రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపిస్తేనే పేద ప్రజలకు న్యాయం జరిగి అభివృద్ధి చెందుతారని తెలిపారు ఈ కార్యక్రమంలో అన్నపర్తి యాదగిరి మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి షర్ఫుద్దీన్ చిందం ప్రకాష్ సుదగాని రామచంద్రు దేవరాయ రమేష్ లింగయ్య యాదగిరి సోమయ్య మంజుల శిరీష మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

**– ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పుట్టల రవి**



**వేములపల్లి అక్టోబర్ 25(మనం న్యూస్):** నవంబర్ 7న హైదరాబాదులో జరగనున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పుట్టల రవి కోరారు. బుధవారం మండ కేంద్రం లోని డా, బీ, ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హల్‌లో కరపత్రం ఆవిష్కరించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్చార్జి సంద్ర నాగరాజు మాదిగ పాల్గొని మాట్లాడుతూ 29 సంవత్సారాల మాదిగ, మాదిగ ఉప కులాల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణకు రానున్న శీతాకాల పార్లమెంటు సమావేశాల్లోనే చట్టబద్ధత కల్పించేలా బిజెపి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ ఈనెల 7న గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలో చేపట్టిన పాదయాత్ర నవంబర్ 7న హైదరాబాద్‌కు చేరుకుంటుందన్నారు. అదే రోజు హైదరాబాద్ లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు మండలం లోని మాదిగ యువకులు, విద్యార్థులు, మహిళలు, ఉద్యోగస్తులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పుట్టల శ్రీను మాదిగ . అంబేద్కర్ యూత్ అధ్యక్షులు పుట్టల అనిల్ మాదిగ, దైద గిరి మాదిగ, బొస్క పరమేష్ మాదిగ , దైద విజయ్ కుమార్ మాదిగ, పగడాల చందు మాదిగ, హనూక్ మాదిగ, సంజయ్ మాదిగ , తరుణ్ మాదిగ , మెరుగు మహేష్ మాదిగ పాల్గొన్నారు.

# తాత్కాలిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నిరంజన్



ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 25 (మనం న్యూస్): మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. యాదగిరి సెలవుల పై వెళ్తున్నందున ఆత్మకూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎం.డి.నిరంజన్ సూపరిండెంట్ మండల ప్రజా పరిషత్ వలిగొండ పరిపాలన సౌలభ్యం కొరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు.

# వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**చిట్యాల, అక్టోబర్ 25(మనం న్యూస్ ):** చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన నకిరేకల్ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం. అనంతరం చెయ్యి గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని, తప్పకుండా నకిరేకల్ నియోజకవర్గం అభివృద్ధి చేసి చూపుతానని, కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. తదనంతరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ



నాయకులు 100మంది నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాటం వెంకటేశం, గుడిపాటి లక్ష్మీనరసింహ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ లో చేరిన వారిలో భూతల నర్సింహ, ఆరూరి నర్సింహ, ఆరూరి మచ్చగిరి, ఆరూరి నరసింహ ,ఆరూరి శంకరయ్య, దొడ్డి బీరయ్య, రాచమల్ల తిరుమలయ్య, రాచమల్ల మహేష్, దొడ్డి సతీష్, గుడుగుంట్ల బీరయ్య, ఏల్లి మల్లయ్య, బైరుగొండ గోపి కి కాండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..

# ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న చేరికల జోష్...



## ఆలేరు నియోజకవర్గంలో ఖాళీ అవుతున్న బిఆర్ఎస్ పార్టీ...

**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 25 (మనం న్యూస్):** టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో ప్రతి రోజు వందలాది మంది కాంగ్రెస్ లోకి చేరుతున్నారు. ఈ సందర్భంగా వారందరికీ బీర్ల ఐలయ్య కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కొద్దిరోజుల క్రితం బిఆర్ ఎస్ పార్టీకి సంబంధించిన ముఖ్యనేతలు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ లోకి చేరారు. దీంతో బిఆర్ఎస్ పార్టీ గుండెల్లో గుబులు మొదలైంది. బుధవారం రోజు యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యాదగిరిగుట్ట మండల పెద్దకందుకురు గ్రామం నుండి మోటకొం డూరు మండలం ముత్తిరెడ్డి గూడెం నుండి, తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామం నుండి, ఆత్మకురూ మండలం పోతిరెడ్డిపల్లి గ్రామం నుండి, గుండాల మండలం వెల్మజాల ముదిరాజ్ సంఘం సభ్యులు, గుండాల పట్టణ నుండి, ఆలేరు మండలం రాఘవపురం గ్రామాల నుండి, ఆలేరు పట్టణంలోని పద్మశాలీలు, రాజపేట మండలం పిట్టల గూడెం గ్రామస్థులు బీర్ల ఐలయ్యని గెలిపించుకుని మా గూడెంను అభివృద్ధి చేసుకుంటామని సుమారు 700మంది పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ లోకి చేరారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**మునుగోడు అక్టోబర్ 25 (మనం న్యూస్)** మునుగోడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ బుధవారం రోజున తనిఖీ చేశారు హాస్పిటల్ కి వచ్చిన రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో. జిల్లా ఎస్పీ కే అపూర్వరావు, డాక్టర్ నర్మదా, ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ రాక

**మనం మోత్కూర్:** నేడు మోత్కూర్ మండలం ముశిపట్ల, రాగిబావి, పనక బండ, గ్రామాలలోఎన్నికల ప్రచారంలోతుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పాల్గొంటారని బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల ముమ్మార ప్రచార ర్యాలీలో భారీ సంఖ్యలో యంపిపి, జెడ్పీటీసీ, యంపిటీసిలు, సర్పంచులు వివిధ గ్రామాల అధ్యక్షకార్యదర్శులు,బూత్ కమిటీల సభ్యులు,ఇంచార్జీలు,యువజన విభాగం నాయకులు, బిఆర్ఎస్వి మండల యువకులు మహిళలు, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# బిఆర్ఎస్ అసత్య ప్రకటనలు మానుకోవాలి

**- 14వ వార్డులో సిపిఎం నుండి బిఆర్ఎస్ లో ఎవరు చేరలేదు**



**నల్గొండ అక్టోబర్ 25 (మనం న్యూస్)** నల్గొండ పట్టణం 14వ వార్డు సిపిఎం పార్టీ నుండి బిఆర్ఎస్‌లో చేరారని ప్రకటన ను సీపీఎం పట్టణ కార్యదర్శి ఎం.డి సలీమ్ తీవ్రంగా ఖండించారు. బుధవారం పట్టణం లోని 14వ వార్డు నుండి సిపిఎం, పార్టీ నుండి బిఆర్ఎస్ లో చేరారని బి ఆర్ ఎస్ కార్యకర్తలను కొంతమందిని పిలుచుకొని కండువాలు మార్చుకొని తప్పుడు ప్రకటనలు చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. 14వ వార్డులో బిఆర్ఎస్ లో చేరిన వారిలో సిపిఎం పార్టీ సభ్యులు కానీ, సానుభూతిపరులు గాని ఎవరూ లేరని తెలిపారు.

# సత్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాస్టర్ సెమినార్



**కోదాడ,అక్టోబర్ 25 మనం న్యూస్:**స్థానిక నాయనగర్ బాప్టిస్ట్ చర్చి ఆవరణములో సత్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాస్టర్ సెమినార్ ఏర్పాటు చేసినారు ఈ సెమినార్ కు ముఖ్యఅతిథిగా కోదాడ మున్సిపల్ కృష్ణ కోఆప్షన్ వంటిపాక జానకి యేసయ్యలు పాల్గొని మాట్లాడుతూ 50 మంది పాస్టర్లు రెండు సంవత్సరాలు బిటిహెచ్ విద్యను చదివి ముగించుకొని ఈరోజు సర్టిఫికెట్లు అందుకున్న సందర్భంగా పాస్టర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.దైవ సేవకులు వారి వారి ప్రజలకు ఆధ్యాత్మిక బోధనలు చేస్తూ అనేకులకు క్రీస్తు ప్రేమను చాటి చెప్పాలని అన్నారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యులు వంటెపాక జానకియేసయ్య సర్టిఫికెట్లు అందుకున్న పాస్టర్లకు శుభాకాంక్షలు తెలుపుతూ మన పేదల పెన్నిధి నిరంతర ప్రజల కొరకు శ్రమించే వ్యక్తి మనందరిలో ఒకరుగా ఉన్న శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ని మరొకసారి గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఆమె కోరారు.అనంతరం ఈనెల 29న జరగబోయే ప్రజా ఆశీర్వాద సభకు తప్పక హాజరై విజయవంతం చేయాలని కోరి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో సత్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సత్యపాల్ డైరెక్టర్ రాజశేఖర్,రక్షకన్,మునగాల మండల పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు మనోజ్ కుమార్ తదితర పాస్టర్లు పాల్గొన్నారు.

## బూషిపాక బాలయ్య మృతి బాధాకరం

- 10 పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన కంకణాల వెంకట్ రెడ్డి గారు..
- కంకణాల వెంకట్ రెడ్డిలి
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు



**చింతపల్లి అక్టోబర్ 25(మనం న్యూస్):** చింతపల్లి మండలం కుర్మేడు గ్రామానికి చెందిన బూషిపాక బాలయ్య మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం కుర్మేడు గ్రామంలో బాలయ్య మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి 10,000/- పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఆయన వెంట చింతపల్లి బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, బిఆర్ఎస్ నాయకులు కుంభం శ్రీశైలం గౌడ్, కుర్మేడు మాజీ సర్పంచ్ నాదిరి రమేష్,మాజీ ఎంపీటీసీ సోమప్ప, రైతు సమన్వయ సమితి సభ్యులు నాదిరి శ్రీశైలం,గడ్డం శేఖర్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.

## బిజెపి,కాంగ్రెస్ పార్టీల ఓటమి లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలి..సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి ఎం సైదయ్య



**వేములపల్లి,అక్టోబర్ 25(మనం న్యూస్):** బిజెపి కాంగ్రెస్ పార్టీల ఓటమి లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ములుగు సైదయ్య కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ పార్టీ కార్యాలయంలో నవంబర్ 30 వ తారీఖున జరగబోయే శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా మిర్యాలగూడ నుంచిమెరుగు వసంత్ కుమార్ కు సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ములుగు సైదయ్య బి ఫాం అందించి మాట్లాడారు. రాష్ట్రంలో అటు కేంద్రంలో అనేక వాగ్దానాలు చేసి నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్న బిజెపి కాంగ్రెస్ దాని మిత్రపార్టీలను ఓడించాలని అదేవిధంగా మా పార్టీ నుండి పోటీ చేయబోతున్న స్థానాలలో విప్లవ శక్తులను గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మల్లేశ్వర్ రావు, నాయకులు నరసింహ, వసంత్ కుమార్,మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చెయ్యాలి

### బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడం కైలాసం

**చండూరు అక్టోబర్ 25( మనం న్యూస్)** మునుగోడు లో గురువారం నిర్వహించే బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభను విజయవంతం చేయ్యాలని గట్టుప్పల బిఆర్ స్ మండల కన్వీనర్ ఇడం కైలాసం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం లో భాగంగా మునుగోడు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహిస్తున్న బహిరంగ సభకు సీఎం కేసీఆర్ హాజరుకానున్నాట్లు తెలిపారు.బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. సిఎం కెసిఆర్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఈ బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనే విదంగా ఘట్టుప్పల మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయ్యాలని తెలియజేశార పిలుపునిచ్చారు.

## స్నేహితురాలికి అండగా నిలిచిన స్నేహితులు



**మనం మోత్కూర్:** 2006-07 సంవత్సరంలో మోత్కూర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు చదువుతున్న కూరెళ్ళ విజయ ఆర్థిక ఇబ్బందులు పడుతుండడంతో విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు బుధవారం విజయకు 21.300 రూపాయలను ఆర్థిక సహాయం చేసి స్నేహితురాలికి అండగా నిలిచారు ఈ సందర్భం గా స్నేహితులు మాట్లాడుతూ ఇకముందు మా తోటి స్నేహితులకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న, మాకు. తోచిన సహాయం చేసి. మిత్రుల మేమున్నామని వారికి భరోసా మనోధైర్యాన్ని అందిస్తా మని అన్నారు ఈ కార్యక్రమంలోగడ్డం సునీల్, బోని యాకు,చుక్క అశోక్, కూరెళ్ళ విష్ణు,సంపత్,గణేష్, తదితరులు. పాల్గొన్నారు.

## వాలీబాల్ లోకల్ ఛాలెంజర్స్ టోర్నమెంట్



వలిగొండ, అక్టోబర్ 25 (మనం న్యూస్): మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో క్రీడా కమిటీ ఆధ్వర్యంలో వాలీబాల్ లోకల్ చాలెంజర్స్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో 10 టీంలు పాల్గొన్నాయి. విన్నర్ గా యువసేన టీం రన్నర్ విజేతగా సర్దార్ టీం గెలుపొందాయి. ఈ కార్యక్రమంలో క్రీడా కమిటీ గౌరవ అధ్యక్షులు మల్లం రమేష్ ఉక్కుర్తి లక్ష్మణ్, అధ్యక్షులు కూచిమల్ల సుధాకర్ మాట్లాడుతూ క్రీడాకారులో ఉన్న ప్రతిభను పెంపొందించడానికి మంచి మార్గంలో నడవడానికి దోహదం చేస్తుందని అందుకోసం క్రీడా కమిటీ ఆధ్వర్యంలో దసరా, సంక్రాంతికి వాలీబాల్ క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మల్లం నరేష్, కోశాధికారి నాగిళ్ల రాము, ప్రధాన కార్యదర్శి బొంగమట్ల కృష్ణ, పిఈటి లు ఎడవల్లి వెంకటేశం, ఎడవల్లి అనిల్ కుమార్, ఉక్కుర్తి నరేష్, మల్లం ఉపేందర్, ఎడవెల్లి సూరేష్, బైరు సైదులు సహాయ కార్యదర్శులు దాసబోయిన వెంకట్, మల్లం సాయి, బత్తుల ప్రశాంత్, కూచిముల్ల నాగేష్,కుమార్, పరకాల దశరథ, ఇంజమూరి శేఖర్, ఎడవెల్లి విజయ్ కుమార్, పరకాల సాయి, మల్లం భాను, ఎడవెల్లి నరసింహ, ఎడవెల్లి సురేష్, మల్లం బాలకృష్ణ, క్రీడాకారులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వంగాల స్వామి గౌడ్ కు నివాళు లర్పించిన పలువురు ప్రముఖులు



**వలిగొండ, అక్టోబర్ 25 (మనం న్యూస్):** వలిగొండ మండలంలోని నెమలి కాల్వ గ్రామానికి చెందిన వంగాల స్వామి గౌడ్ బుధవారం మృతి చెందారు. కాగా ఆయన పార్థివ దేహానికి పలువురు ప్రముఖులు పూలమాలలు సమర్పించి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, హైకోర్టు రిటైర్డ్ జస్టిస్ వంగాల ఈశ్వరయ్య, మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వంగాల వాసుదేవ్ గౌడ్, వంగాల వెంకన్న గౌడ్, బాలరాజ్ గౌడ్, చెరుకు సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## బాధిత కుటుంబానికి భరోసాగా ఉంటా..!: ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు



**మిర్యాలగూడ అక్టోబర్ 25 (మనం న్యూస్) :** మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామానికి చెందిన మైలపల్లి పుల్లారావు (50) మృతి చెందడంతో వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్రావు బుధవారం పరామర్శిం చారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. భాదిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని భరోసానిచ్చారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ దాములూరి రంగారావు, బిఆర్ఎస్ నాయకులు సాధినేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## జనగర్జన సభను విజయవంతం చేయండి



**మనం మోత్కూర్** బిజెపి ఆధ్వర్యంలో ఈనెల 27 న సూర్యాపేటలో జరిగే భారీ జనగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్ మోత్కూర్ మున్సిపల్ అధ్యక్షులు పోచం సోమయ్య, కోరారు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ బిజెపి తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా కడియం రామచంద్రయ్య ను జిల్లాలోని బిజెపి అభ్యర్థి ఎమ్మెల్యేలను గెలిపించాలని కోరుతూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఈ బహిరంగ సభకు హాజరవుతున్నారనిఈ జనగర్జన సభను బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో నాయకులుఆరే శ్రీను,ఎడ్ల రాము, మహేశ్వరం సంజీవ, పద్మ చేకూరి మల్లేష్ కందుకూరి ప్రకాష్ బత్తుల యాదగిరి, నిలిగొండమత్స్యగిరి, శంబయ్య గౌడ్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు

## నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గం టికెట్టు జనసేనకు కేటాయించవద్దు:గోలి ప్రభాకర్



**నకిరేకల్, అక్టోబర్ 25,(మనం న్యూస్):** బీజేపీ,జనసేన పార్టీలు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కలసి పోటీ చేస్తాయని, అందులో భాగంగా నకిరేకల్ నియోజకవర్గం జనసేన పార్టీకి కేటాయించబోతున్నట్టు వస్తున్న వార్తలనుద్దేశించి బుధవారం ఉదయం హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని తన నివాసంలో బీజేపీ ఎస్సీమోర్చా నల్గొండ జిల్లా అధ్యక్షులు గోలి ప్రభాకర్ కలసి కోరారు.ఈ సందర్భంగా గోలి ప్రభాకర్ మాట్లాడుతూ... నకిరేకల్ నియోజకవర్గంలో బీజేపీ పటిష్టంగా, బలంగా ఉన్నదని కాంగ్రెస్ ,బిఆర్ఎస్ లకు ప్రత్యమ్నయంగా ఎదిగిందని చాలా మంది కార్యకర్తలు నాయకులు కష్టపడి పని చేస్తున్నారని అన్నారు. వారందరికీ చాలా ఇబ్బందికర పరిస్థితులు రాకుండా చూడాలని బీజేపీ అభ్యర్తిగా నాకు అవకాశం కల్పిస్తే నకిరేకల్లో బీజేపీ జెండా ఎగురావేస్తా అని చెప్పారు. ముప్పై మూడు సంవత్సరాలనుండి బీజేపీలో వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎన్నోసార్లు అధికార పార్టీ లతో పోరాడి కేసుల పాలై,జైలుకు వెళ్లడం జరిగింది అన్నారు. పార్టీ పొత్తుల విషయం లో పునరాలోచించి,సరైన నిర్ణయం తీసుకుని నియోజకవర్గం అభ్యర్థిత్వనికి మొగ్గు చూపాలని కోరారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్సీమోర్చా నల్గొండ జిల్లా కోశాధికారి నాగిళ్ల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత నిమర్జనం



**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 25 (మనం న్యూస్):** ఆత్మకూరు(ఎం) మండలంలో దుర్గామాత శరన్నవరాత్రులను పురస్కరించుకొని ఆత్మకూరు పట్టణ కేంద్రం శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయం దుర్గామాత విగ్రహాన్ని బుధవారం బాజ భజంత్రీలతో శోభ యాత్రగా స్థానిక వీర్ల చెరువులో నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జన్నాయికోడే నగేష్, ఎంపీటీసీ యాస కవిత ఇంద్రా రెడ్డి, దేవాలయ చైర్మన్ పొన్నగాని జహంగీర్ గౌడ్, ముఖ్య అతిథి కొప్పుల హరిదీప్ రెడ్డి, మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్, పాలకమండలి సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు సెంటర్లను పరిశీలించిన తహసిల్దార్



**శాలిగౌరారం అక్టోబర్ 25( మనం న్యూస్)** శాలిగౌరారం 2 పిపిసి తిరుమలరాయినిగూడెం 3పిపిసి అడ్లూరు 5 పి పి సి మాదారంకలాన్ ధాన్యం కొనుగోలు సెంటర్లను తహసిల్దార్ పాల్ సింగ్ ఎంపీడీఓ రేఖల లక్ష్మయ్య బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని మార్కెట్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి శీన నాయక్,నవీన్ కుమార్, ఏ ఏ ఓ శ్రవణ్ కుమార్ రెడ్డి, నవీన్ ప్యాక్స్ కార్యదర్శి ఆంజనేయులు సంటర్ ఇన్చార్జీలు యా రాల పద్మ కర్నాటి శంకర్ చిలుకూరు సుమన్ తాటిపాముల జయరాజు రైతులు గుజలాల్ శేఖర్ బాబు తాళ్లూరు మురళి కుంభం యాదయ్య కోతి మారయ్య మందడి కేశవరెడ్డి మాచర్ల కర్ణాకర్ పాల్గొన్నారు.

## సిద్ధమైన ప్రజా ఆశీర్వాద సభ ప్రాంగణం



**మునుగోడు అక్టోబర్ 26(మనం న్యూస్)** మునుగోడు మండల కేంద్రంలోని 26న జరిగే ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లు పూర్తయ్యాయి గురువారం రోజున జరగబోయే ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి వర్యులు సీఎం కేసీఆర్ పాల్గొంటారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సభ ప్రాంగణం పనులను ఏర్పాట్లను సిబ్బంది పూర్తి చేశారు.

## ఆలేరు నియోజకవర్గ కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయండి

### - మండల ఇంఛార్చ్ మొగులగాని మల్లేశం గౌడ్



**ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 25 (మనం న్యూస్):** ఆలేరు నియోజకవర్గంలో ఈనెల 29వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3:00 గంటలకు ఆలేరులో జరుగు బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ పాల్గొననున్నారు. ఆలేరు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పిలుపు మేరకు ఆత్మకూరు(యం) మండలం నుండి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, మండల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని జరగబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల ఇంఛార్చ్ మల్లేశం గౌడ్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రానున్న ఎన్నికల్లో ఆత్మకూరు మండలంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలుపుతూ ఆలేరు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డికి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, యాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి, భాష బోయిన ఉప్పలయ్య, ప్రతికంఠం పూర్ణచంద్ర రాజు, కాంబోజు భాను ప్రకాష్, గడ్డం దశరథ, కోలా సత్తయ్య, కట్టెల నర్సయ్య, మామిడి శ్రీనివాస్ రెడ్డి, గొట్టేటి శ్రీనివాస్, ఎండి అజిముద్దీన్, తవిటి వెంకటేశ్వర్లు, మేడి శ్రీనివాస్, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు, సర్పంచులు, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టిన దేవరకొండ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమారు

**పెద్ద అడిశర్లపల్లి:అక్టోబర్ 25(మనం న్యూస్)** బుధవారం పిఏపల్లి మండలం ఘట్టు నెమలిపురం, మాదాపురం జీ.భీమనపల్లి, ఘనిపల్లి, కేశనేనిపల్లి, పోల్కంపల్లి, ఘణపురం, అక్కంపల్లి,గుడిపల్లి, రోళ్ళకల్, చిల్కమర్రి గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమారు పాల్గొని మాట్లాడుతూ.... దేవరకొండలో ఇప్పటివరకు కంటి ముందు అభ్యర్థి ఇంటి ముందు అభివృద్ధి.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పుడూ ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసమే పాటు పడుతున్నాను బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రకటనలో,మ్యానిఫెస్టో విడుదలలో, ప్రచారంలో ఎట్టైతే ముందు ఉందో రేపు జరిగే ఎన్నికల్లో కూడా విజయం సాధించడం లో బిఆర్ఎస్ పార్టీ ముందుంటుంది బీఆర్ఎస్ మేనిఫెస్టో చూసి ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అయింది. అదే బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోకి, హామీలకు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు గ్యారెంటీ. వచ్చే ఐదేండ్లలో ప్రజల సంక్షేమం, అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేయబోతున్నదన్న బీఆర్ఎస్ మేనిఫెస్టో అని ఆయన తెలిపారు. తెలంగాణలో 93 లక్షల పైగా కుటుంబాలకు కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికి ధీమా పథకం 5 లక్షల బీమా ఇవ్వడం జరుగుతుంది అని ఆయన



తెలిపారు. తెలంగాణ అన్నపూర్ణ పథకం' పేరుతో... తెల్ల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం, ఆసరా పెన్షన్ రూ.2016 నుండి రూ.5016 పెంపు అధికారంలోకి మొదటి సంవత్సరం రూ.3016 చేసి 5 సంవత్సరాల్లో రూ.5016 చేయడం జరుగుతుంది అని తెలిపారు.వికలాంగుల పెన్షన్ రూ.4016 నుండి రూ.6016 పెంపు, రైతు బంధు పథకం ఎకరానికి రూ.10,000 నుండి రూ.16,000 వేలకు పెంపు,మొదటి సంవత్సరం ఎకరానికి రూ.12,000 చొప్పున ఇచ్చి పెంచుతూ రూ.16,000 ఇవ్వడం జరుగుతుంది. సౌభాగ్య లక్ష్మి పథకం, ర్హులైన ప్రతి మహిళకు రూ.3,000 భృతి, అర్హులైన వారికి రూ.400లకే గ్యాసి సిలిండర్, అక్రిడేషన్ కార్డున్న ప్రతి జర్నలిస్ట్ కుటుంబా నికి రూ.400లకే గ్యాస్ సిలిండర్. ఆరోగ్య లక్ష్మి పెంపు ఆరోగ్య లక్ష్మి రూ.15లక్షలకు పెంపు, బీసీలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం,దళిత బంధు కొనసాగింపు ఈ తొమ్మిది సంవత్సరాల్లో చెప్పిన చెప్పని హామీలు అన్ని నెరవేర్చి తిరిగి ప్రజలు ఆశీర్వదించాలని కోరుతున్న బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకుందాం అని ఆయన అన్నారు

-కర్ణాటకలో కాంగ్రెస్ గ్యారంటీలు పూటకొకటి ఎగిరిపోతున్నాయి -ఆరునెలలకే కర్ణాటక అతలాకుతలం అవుతున్నది- అవమానాలు, అవహేళనలు ఎదుర్కొని పోరాడి తెలంగాణ సాధించుకున్నాం - తెచ్చుకున్న తెలంగాణలో కృష్ణ, గోదావరి జలాలను తెలంగాణ బీళ్లకు మళ్లించుకున్నాం -కొత్త జిల్లాలు ఏర్పాటు .. జిల్లాకో మెడికల్ కళాశాల ఏర్పాటు -దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి మరోసారి దేవరకొండ ఖిల్లాపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి లు అన్నారు. జరిగిన అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ వల్లే జరిగింది. ఇకపై కూడా అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుంది అని ఆయన తెలిపారు. కంటి ముందు అభ్యర్థి ఇంటి ముందు అభివృద్ధి.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నేను. ఎప్పుడూ ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసమే పాటు పడుతున్నాను అని ఆయన తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రకటనలో, మ్యానిఫెస్టో విడుదలలో, ప్రచారంలో ఎట్టైతే ముందు ఉందో రేపు జరిగే ఎన్నికల్లో కూడా విజయం సాధించడం లో బిఆర్ఎస్ పార్టీ ముందుంటుంది అని అన్నారు.బీఆర్ఎస్ మేనిఫెస్టో చూసి ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అయింది అని తెలిపారు.కెసిఆర్ గారు ప్రవేశపెట్టిన దళిత బంధు, రైతుబంధు, ఉచిత కరెంటు, ఆసరా పెన్షన్ వంటి సంక్షేమ పథకాల పేర్లు మార్చి కాంగ్రెస్ గ్యారెంటీల పేరుతో మోసం చేసే ప్రయత్నం చేస్తుంది అని తెలిపారు.అదే బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోకి, హామీలకు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు గ్యారెంటీ అని ఆయన అన్నారు. వచ్చే ఐదేండ్లలో ప్రజల సంక్షేమం, అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేయబోతున్నదన్న బీఆర్ఎస్ మేనిఫెస్టో అని ఆయన తెలిపారు.తెలంగాణలో 93 లక్షల పైగా కుటుంబాలకు కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికి ధీమా పథకం 5 లక్షల బీమా ఇవ్వడం జరుగుతుంది అని ఆయన తెలిపారు.తెలంగాణ అన్నపూర్ణ పథకం' పేరుతో... తెల్ల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుంది అని ఆయన అన్నారు.ఆసరా పెన్షన్ రూ.2016 నుండి రూ.5016 పెంపు అధికారంలోకి మొదటి సంవత్సరం రూ.3016 చేసి 5 సంవత్సరాల్లో రూ.5016 చేయడం జరుగుతుంది అని తెలిపారు.వికలాంగుల పెన్షన్ రూ.4016 నుండి రూ.6016 పెంపు,రైతు బంధు పథకం ఎకరానికి రూ.10,000 నుండి రూ.16,000 వేలకు పెంపు,మొదటి సంవత్సరం ఎకరానికి రూ.12,000 చొప్పున ఇచ్చి పెంచుతూ రూ.16,000 ఇవ్వడం జరుగుతుంది తొమ్మిదిన్నరేళ్లుగా ప్రజలతో ఉన్నాం అని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి, PACS చైర్మన్ వలపు రెడ్డి,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తోటకురి పరమేష్,యాదాద్రి ఎన్రా చైర్మన్ ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్, రేటినేని ముత్యపు రావు,మునగాల అంజి రెడ్డి,మాధవ రావు,బొడ్డు గోపాల్ గౌడ్,ఎర్ర యాదగిరి,బురం గురువయ్య,వెంకటేష్ ,సైదులు,జగన్,సుధాకర్,భాషిపాక రవి,గోలి గిరి,మాల్యా నాయక్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని కోరుకుంటున్న ప్రజలు





**-బీఆర్ఎస్ పార్టీ పై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి అదే కాంగ్రెస్ పార్టీ గెలుపుకు పునాది**

**-ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న చేరికల జోష**

**-టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య**

**యాదగిరిగుట్ట , అక్టోబర్ 25 (మనం న్యూస్)** రెండు పర్యాయాలు అధికారం ఇస్తే ప్రజలను పట్టించుకోని బీఆర్ఎస్ పార్టీ పై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉన్నదని అదే కాంగ్రెస్ పార్టీకి గెలుపు నాంది అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యాదగిరి గుట్ట మండల పెద్దకందుకురు ,మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం ,తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామం,ఆత్మకురూ మండలం పోతిరెడ్డిపల్లి ,గుండాల మండలం వెల్మజాల ముదిరాజ్ సంఘం సభ్యులు, గుండాల పట్టణ నుండి,ఆలేరు మండలం రాఘవపురం, అలేరు పట్టణంలోని పద్మశాలీలు, రాజపేట మండలం పిట్టల గూడెం గ్రామస్థులు బీర్ల ఐలయ్య సమక్షంలో సుమారు 700 మంది పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ లోకి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని రెండు పర్యాయాలు అధికారం ఇస్తే ఉద్యోగ నియామకాలు వేయలేదని డబల్ బెడ్రూంలు ఇవ్వలేదని ఏ ఒక్కరికి కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని కొత్తగా పెన్షన్ ఇవ్వలేదని ప్రజలు బీఆర్ఎస్ పార్టీ పై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అదే కాంగ్రెస్ పార్టీకి రానున్న రోజుల్లో అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండారు దత్తాత్రేయను మర్యాదపూర్వకంగా కలిసిన రచ్చ శ్రీను





**యాదగిరిగుట్ట, అక్టోబర్ 25 (మనం న్యూస్ )** నాంపల్లి ఎక్సిబిషన్ గ్రౌండ్ లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కుమార్తె శ్రీమతి విజయలక్ష్మీ ఎర్పాటు చేసిన అలై బలై కార్యక్రమంలో స్టేట్ జాక్ కన్వీనర్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం రచ్చ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కన్వీనర్ భువనగిరి శ్రినివాస నేత , శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు కాంగ్రెస్

## మెజార్టీ ఏ లక్ష్యంగా పనిచేద్దాం: బద్దం సుధీర్



**నల్గొండ అక్టోబర్ 25 (మనం న్యూస్)** గడప గడపకు కాంగ్రెస్ కాంగ్రెస్ పాటితోనే అభివృద్ధి సాధ్యమని తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్. ఎంపిటిసి 1 పల్లె ఎల్లయ్య ఎంపిటిసి బత్తిని మట్టయ్య గౌడ్ లు అన్నారు బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తిప్పర్తి మండల కేంద్రంలోని సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు హామీలను ప్రతి ఓటర్కు వివరించారు కాంగ్రెస్ పార్టీ వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు నెల రోజులు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడుల పని చేస్తూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి భారీ మెజార్టీ ఏ లక్ష్యంగా ముందుకు నడవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆదిమూలం ప్రశాంత్. బద్దం సైదులు. గుండు శ్రీనివాస్ గౌడ్. రమణారెడ్డి .జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉట్కూరి రాజు. ఆదిమూలం సురేష్. ఎస్ కే హాలీ లతీఫ్ .పాషా.తెలంగాణ గౌడ సంఘం మండల అధ్యక్షుడు తండు సతీష్ గౌడ్ . జానకి రాములు .వంగూరి గిరి. జాకెట్ భాస్కర్. బత్తుల సోమరాజ్. సోషల్ మీడియా మండల కన్వీనర్ శివకృష్ణ. నూకల వెంకన్న . గుండెబోయిన సైదులు. మమ్మద్ జావిద్. అహ్మద్ గౌస్ పాషా. చింతకుంట్ల నాగరాజు. వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

## టీపీసీసీ స్టార్ క్యాంపెయినర్, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ అక్టోబర్ 25 (మనం న్యూస్)** తిప్పర్తి జడ్పీటీసీ, గుత్తా ప్రధాన అనుచరుడు పాశం రాంరెడ్డి, తిప్పర్తి ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మి లింగారావు, రైతుబంధు మండల అధ్యక్షుడు ముత్తినేని శ్యామ్,వివిధ గ్రామాల సర్పంచ్ లు,ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు, వివిధ గ్రామాల బిఆర్ఎస్ గ్రామ శాఖల అధ్యక్షులు బిఆర్ఎస్ కి రాజీనామా చేసి టీపీసీసీ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో హైదరాబాదులోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ నాకు మద్దతు ఇవ్వండి..పార్టీలోకి వచ్చే వారికి మాటిస్తున్న..వచ్చే ఐదేళ్లు మీ సేవలో ఉంటా అని అన్నారు.నల్గొండను ప్రశాంతంగా అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ సందర్భంగా పార్టీలో డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి,చిలుక శ్రీనివాస్ రెడ్డి, ఉయ్యాల నాగరాజు,నులపరాజు శ్రీనివాస్,మెరుగు వెంకన్న, ఎండీ బాబర్,వంశీ,సర్పంచులు రొట్టెల రమేష్, ప్రవీణ్ కుమార్,వెంకట్రామిరెడ్డి, మర్రి యాదయ్య,హసన్ బీ, సుశీల,శ్రీదేవి,సతీష్,తునేం రవి, ఎంపీటీసీ సిరివెన్నెల, మాజీ సర్పంచ్ లు,బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పెద్ద ఎత్తున పార్టీలో చేరడం జరిగింది....

# బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు..!

## కెసిఆర్ హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి..!



**మిర్యాలగూడ అక్టోబర్ 25 (మనం న్యూస్):**నల్గొండ జిల్లా మాడ్గుల పల్లి మండలంలోని పలు గ్రామాల్లోని కాంగ్రెస్ పార్టీకి చెందిన 1450 మంది శుక్రవారం బీఆర్ఎస్ చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం నియోజకవర్గ అభివృద్ధి శర వేగంగా జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ కు హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాములాపహాడ్ గ్రామ సర్పంచ్ యాతం లక్ష్మి నరేందర్ రెడ్డి, ఎంపిటిసి యాతం కళింగా రెడ్డి ల ఆధ్వర్యంలో 100 మంది, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య ఆధ్వర్యంలో చిరుమర్తి గ్రామానికి చెందిన 300 మంది, జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు ఎండి.మోసిన్ అలీ ఆధ్వర్యంలో ఆగమోత్కూర్ గ్రామానికి చెందిన 400 మంది, ఎంఎంపిపి గౌరవ సలహాదారులు పోకలరాజు, సీనియర్ నాయకులు చొక్కా రావు ల ఆధ్వర్యంలో కాల్లవలపాలెం గ్రామానికి చెందిన 150 మంది, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇసుకబావిగూడెం కు చెందిన 50 మంది, బొమ్మకల్ గ్రామ సర్పంచ్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో 100 మంది, గురప్పగూడెం గ్రామ సర్పంచ్ కర్ర ఇంద్ర రెడ్డి ఆధ్వర్యంలో 150 మంది, కుక్కడం గ్రామ సర్పంచ్ గోవిందరెడ్డి, సోములు, శ్రీను ల ఆధ్వర్యంలో 200 ల మంది, ఈ మొత్తం 1450 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ లో చేరారని వివరించారు. సీఎం కెసిఆర్ ప్రభుత్వ హయాంలో మిర్యాలగూడ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై బి ఆర్ ఎస్ పార్టీలో భారీగా చేరుతున్నారని తెలిపారు.

# గడపగడపకు కాంగ్రెస్ మేనిఫెస్టో..!

## – జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్



**మిర్యాలగూడ అక్టోబరు 25 (మనం న్యూస్):** దామరచర్ల మండల%శీ% వాడపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన గడపగడపకు కాంగ్రెస్ మేనిఫెస్టో, 6 గ్యారంటీ స్కీముల కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ ఆయన మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీని ప్రజలందరూ ఆదరించాలని, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల స్కీములను, ప్రభుత్వం ఏర్పాటు చేయగానే అమలు చేసి అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ మండల అధ్యక్షులు బత్తుల శ్రీను, ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా ఇన్చార్జి హడావత్ నాగు నాయక్ , బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, మండల కాంగ్రెస్ నాయకులు కొమ్ము దాసు, వాడపల్లి మాజీ సర్పంచ్ బనావాత్ అరుణ బాబు, మండల కాంగ్రెస్ నాయకులు సుద్దబోయిన సైదులు గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు అల్లం నాగరాజు యాదవ్, వీరప్పగూడెం గ్రామ అధ్యక్షులు బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్, మండల మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ డి ఖాదర్, నరసింహారెడ్డి, పొదిల శ్రీను, శుద్ధబోయిన నరసయ్య, యాతంసైదులు, అద్య నాయక్, కృష్ణ నాయక్, ఆనంద్ నాయక్, బత్తుల కోటేశ్వరరావు, భక్తుల శ్రీను, భక్తుల చంటి, తురక శివ, రాంబాబు, సిద్దయ్య, వెంకటయ్య, గోపి, రాజుమరియు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# ఎక్కడికెళ్ళిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు

## – ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్



**నకిరేకల్, అక్టోబర్ 25,(మనం న్యూస్):** నల్గొండలోనీ కాంగ్రెస్ లో నలుగురు ముఖ్యమంత్రులు తయారవుతున్నారనీ, కాంగ్రెస్ నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేదని, నకిరేకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చిరుమర్తికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. నకిరేకల్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి ఎంపీ బడుగుల విలేకరుల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలకు సేవ చేద్దాం అని ఆలోచన లేదని, పదవుల కోసం కుర్చీల కోసం పాకులాడుతున్నారని విమర్శించారు. నకిరేకల్ నియోజకవర్గం లో ప్రజలు ప్రశాంతంగా ఉండాలంటే , అరాచకాలు లేకుండా రౌడీయిజం లేకుండా ప్రజలు ఎవరు పని వారు చేసుకుని జీవించాలంటే, చిరుమర్తి లింగయ్యను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్నారు. సౌమ్యుడు, అభివృద్ధి కోసం పనిచేసేవాడు, చెడును ప్రోత్సహించనీ వ్యక్తి చిరుమర్తి లింగయ్యను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుల అరెస్ట్

## సిఐ బ్రహ్మ మురారి



**తుంగతుర్తి : అక్టోబర్ 25,(మనం న్యూస్):** తుంగతుర్తి మండల పరిధిలోని రామన్నగూడెంతండాలో అప్పులు ఆస్తులకు సంబంధి ంచిన విషయంలో ఈనెల 24న భర్తను భార్య, కుమారుడు కలిసి హత్య చేసిన కేసులో నిందితులను బుధవారం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించి నట్లు సీఐ బ్రహ్మ మురారి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ప్రవీణ్‌తో కలిసి మీడియా ముందు నిందితులను ప్రవేశపెట్టి మాట్లాడారు. భూక్య హర్జను భార్య కైక, కుమారుడు కలిసి కత్తిపీటతో హత్య చేసి పరారు అయినట్లు అంగీకరించినట్లు తెలిపారు. బుధవారం వీరిద్దరూ కేసుకు సంబంధించిన విషయంపై తుంగతుర్తికి లాయర్‌ను కలిసేందుకు వస్తుండగా పట్టుకున్నట్లు పేర్కొ న్నారు. ఈ కేసును చేధించిన హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, రైటర్ నరేష్, అశోక్, సతీష్, రవిలను అభినందించారు.

# విజయం కోసం "వారియర్స్" ప్రధాన పాత్ర పోషించాలి..!

## – బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు





**మిర్యాలగూడ అక్టోబర్ 25 (మనం న్యూస్):** సాధారణ ఎన్నికల్లో మూడోసారి తన విజయం కోసం సోషల్ మీడియా వారియర్స్ ప్రధానపాత్ర పోషించాలని మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు కోరారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలో ఎస్ వి గార్డెన్స్ లో నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్, ముఖ్య ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ సోషల్ మీడియా వారియర్స్ నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ పథకాల లబ్ధిదారులు విషయాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని కోరారు. అదేవిధంగా ప్రత్యర్థుల దుష్ప్రచారాలను వెంటనే తిప్పికొట్టాలని సూచించారు. నియోజకవర్గంలో ప్రతీ ఆవాసంలో రోడ్లు, డ్రైనేజ్, వైకుంఠధామం, హరితహారం, పల్లె ప్రకృతివనం తదితర పనులు 90 శాతం పూర్తి చేసుకున్నామన్నారు. చెత్తా చెదారం లేకుండా గ్రామాలను బాగు చేసుకున్నామన్నారు. గ్రామాల వారీగా అభివృద్ధి, సంక్షేమం పై పూర్తి గణాంకాలతో కర పత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ నెల 31న జరుగు ప్రజాశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరవుతారని, ఈ సభకు 70 వేలకు పై ప్రజలను తరలించాలని బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను, వారియర్లను కోరారు. సమావేశాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ సోషల్ మిడియా రాష్ట్ర కన్వీనర్ దినేష్ చౌదరి మాట్లాడుతూ బీఆర్ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా వార్ రూం నుంచి వచ్చే ప్రతీ కంటెంట్ పై వారియర్స్ ఫాలో కావాలన్నారు. రాజకీయ లబ్ధికోసం ఫేక్ న్యూస్ ప్రచారాలను త్రిప్పికొట్టాలని సూచించారు. బిఆర్ఎస్ బలాలపై విస్తృతంగా ప్రజలకు గుర్తుచేయాలన్నారు. సోషల్ మీడియా వారియర్స్ నిర్లక్ష్యం లేకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. యూత్ మోటివేటర్ మహేంద్ర గురూజీ మాట్లాడుతూ బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ బ్రాండ్ అంబాసిడర్స్ గా ప్రతీ ఒక్కరూ సైన్యంలో పని చేయాలని కోరారు. తటస్థంగా, గందరగోళంగా ఉండే ఓటర్లకు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై అవగాహన కల్పించాలని కోరారు. టీం వర్క్ తో పాటు టైం మేనేజ్ మెంట్ ఫాలో కావాలని, గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో డీసీఎంఎస్ జిల్లా వైస్ చైర్మన్ దుర్గం పూడి నారాయణరెడ్డి, ఏఎంసి చైర్మన్ భైరం బుచ్చయ్య, వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, పి.ఏసిఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, మట్టపల్లి సైదులు యాదవ్, డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్లు, కౌన్సిలర్లు,సర్పంచులు, ఎంపిటీసీలు, యువకులు, మహిళలు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యానగర్‌లో కన్నులపండువగా దుర్గామాత శోభాయాత్ర

## విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు

## – వార్డు కౌన్సిలర్, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి పావని క్రపాకర్

## –అలరించిన రాజమండ్రి కళాకారుల ప్రదర్శనలు



**సూర్యాపేట అక్టోబర్ 25 (మనం న్యూస్):** పట్టణంలోని విద్యానగర్ 45 వ వార్డు పాత నవతా ట్రాన్స్‌పోర్ట్ గ్రౌండ్ నందు నెలకొల్పిన దుర్గామాత విగ్రహం వద్ద దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వార్డు మహిళల సహకారంతో ఎంతో ఘనంగా నిర్వహించినట్లు వార్డు కౌన్సిలర్, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి పావని క్రపాకర్ అన్నారు. దుర్గామాత ఉత్సవాలు, బతుకమ్మ వేడుకలలో ముఖ్య అతిధిగా పాల్గొన్న విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల సునీత జగదీష్ రెడ్డి దంపతులకు ధన్యవాదములు తెలిపారు. మహిళల సహకారంతో సద్దు బతుకమ్మ వేడుకలు వార్డులో అత్యంత వైభవంగా నిర్వహించామని, పాల్గొని విజయవంతం చేసిన మహిళలకు ధన్యవాదములు తెలిపారు. బతుకమ్మ ఉత్సవాలలో ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందజేసినట్లు చెప్పారు. బుధవారం నాడు అమ్మవారి నిమజ్జనం శోభాయాత్రను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు మహిళలు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. రాజమండ్రి నుండి వచ్చిన కళాకారుల న్రత్య ప్రదర్శనలు, విచిత్ర వేషదారణలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యానగర్ నుండి సద్దల చెరువు వరకు శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాస్, వెంపటి నాగరాజు, మిర్యాల వెంకటేశ్వర్లు, మిర్యాల శివకుమార్, పోకల శ్రీను, మిర్యాల కవిత, మేడిగ ఉమ, కళ్యాణ్, వెంకటేష్, భిక్షం, సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో అన్నదానం

**మిర్యాలగూడ అక్టోబర్ 25 (మనం న్యూస్) :** మిర్యాలగూడ పట్టణం గాంధీనగర్ లోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో కీ.శే. తిరునగరు గంగాధర్, తిరునగరు రమేష్ ల జ్ఞాపకార్థం మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తిరునగరు నాగలక్ష్మిల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు ప్రారంభించారు. అంతకు ముందు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు ఎమ్మెల్యే భాస్కర్ రావు కు ఆశీర్వచనాలు అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు మాట్లాడుతూ దేవి నవరాత్రుల ఉత్సవాలను కన్నుల పండుగగా జరుపుకోవడం సంతోషకరమన్నారు, ప్రజలంతా భక్తి మార్గాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ జిల్లా వైస్ చైర్మన్ దుర్గెంపూడి నారాయణరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ పత్తిపాటి నవాబ్, కౌన్సిలర్లు ఉదయ్ భాస్కర్, బిఆర్ఎస్ నాయకులు కర్నే గోవింద్ రెడ్డి, మన్నెం లింగారెడ్డి, బల్లెం అయోధ్య, గొంగిడి సైదిరెడ్డి, కందగట్ల అశోక్, రేపాల రమేశ్, ఎం.డి ఖాదర్, వహీద్ తదితరులు పాల్గొన్నారు.